ప్రజాశక్తి
బుధవారం 31 జులై 2024 8 పేజీలు
గుంటూరు పల్నాడు

# కౌన్సిల్ భేటిపై పీఠముడి

- 5 నెలలు దాటినా ముడిపడని స్టాండింగ్ కమిటీ, కౌన్సిల్ సమావేశాలు
- బాధ్యతలు స్వీకరించని కమిషనర్ దినేష్
- ఇన్‌ఛార్జి కమిషనర్‌కు ఇవ్వని పూర్తి అదనపు బాధ్యతలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు కౌన్సిల్ సమావేశం నిర్వహణపై ప్రతిష్టంభన కొనసాగుతోంది. జులై 20న కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని మేయర్ కావటి మనోహర్ నాయుడు ఈనెల 8న నగరపాలక సంస్థ అధికారులకు లేఖ రాసినా అప్పటి కమిషనర్ చేకూరి కీర్తి స్పందించలేదు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడంతో వైసిపి ఆధ్వర్యంలోని కౌన్సిల్ సమావేశం నిర్వహణకు ప్రతిష్టంభన ఏర్పడింది. సమావేశం నిర్వహణకు టిడిపి ప్రజా ప్రతినిధులు ఆసక్తి చూపకపోవడంతో ఈ ప్రతిష్టంభన కొనసాగుతోంది. తాను సూచించిన విధంగా సమావేశం పెట్టనందుకు

ఈనెల 20న మేయర్ కావటి మనోహర్ నాయుడు నల్లచొక్కా ధరించి నిరసన తెలిపారు. అధికారుల తీరును తప్పుపట్టారు. ప్రధానంగా అప్పటి కమిషనర్ చేకూరి కీర్తి తీరుపై

2లో

## సాగర్‌కు పెరిగిన వరద ప్రవాహం

### 517.20 అడుగుల వద్ద నీటి మట్టం

ప్రజాశక్తి-విజయపురిసౌత్

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుండి 1,55,716 క్యూసెక్కుల నీరు వస్తుండడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు మంగళవారం నాటికి నీటిమట్టం 517.20 అడుగులకు చేరింది. ఇది 144.2194 టిఎంసిలకు సమానం. నాగార్జునసాగర్ నుండి కుడి కాల్వ ద్వారా 5,944 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి ద్వారా 800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎడమకాల్వ, ప్రధాన జల విద్యుత్ కేంద్రానికి నీటి విడుదల లేదు. శ్రీశైలం జలాశయానికి ఎగువ నుండి 4,32,866 క్యూసెక్కులు వస్తుండడంతో ప్రాజెక్టు 5 క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇదే ప్రవాహం కొనసాగితే మరో వారం రోజుల్లో నాగార్జునసాగర్ జలాశయం పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు, కనీస స్థాయి నీటిమట్టం 510 అడుగులు.

2 లో

కోట్ల మందికి ఒక్కడు అంబేద్కర్

## గుర్రపు డెక్కను తొలగించేందుకు చర్యలు

8 లో

## హద్దులను మూడ్రోజుల్లో తేల్చకుంటే ధర్నా

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

శ్రీ & శ్రీమతి దివి బాల సుబ్రహ్మణం - వెంకట రమణ గారు
మండల విద్యాశాఖాధికారి, పెదనందిపాడు మండలం

మా నాన్నగారు శ్రీ దివి బాల సుబ్రహ్మణ్యం గారు
35 సం॥లుగా విద్యాశాఖలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి
ఎందరో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది అందరి మన్ననలు పొంది
14 సం॥లుగా పెదనందిపాడు మండల విద్యాశాఖాధికారిగా నేడు ఉద్యోగ విరమణ
చేయు సందర్భంగా వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ...

కుమారుడు - కోడలు
దివి సురేంద్రబాబు - మనీషాసాయి (హైదరాబాద్)

కుమార్తె - అల్లుడు
అడపాల భాగ్యలక్ష్మి - వెంకటేశ్వరరావు

రేపట్నుండి తాతయ్య మాతోనే... ఆడుకుంటాడుగా...

మనవళ్ళు :
జయదీప్, జోష్నవ్ (బెంగుళూరు)

శ్రీ రావులపల్లి వీరరాఘవయ్య
శ్రీమతి వరలక్ష్మి

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు..

గత 41 సం॥లు పైగా సీతానగరం పి.డబ్ల్యు.డి. వర్క్‌షాపులో
వివిధ హోదాలలో పనిచేసి అధికారులు, సహోద్యోగుల మన్ననలు
పొందటమే కాక, కార్మికుల హక్కుల కోసం "సిఐటియు" సంఘ
నాయకులుగా విశేష కృషి చేసి ఈ రోజు 31-7-2024వ తేదీన
ట్రేడ్స్‌మెన్ గ్రేడ్-2 (వెల్డర్)గా ఉద్యోగ విరమణ చేయుచున్న
శ్రీ రావులపల్లి వీర రాఘవయ్య గారి
భావి జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో
విలసిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...

కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

## ఎంబిబిఎస్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లిలో అందరి సుపరిచితుడైన డాక్టర్ డిఎస్ఎన్ శర్మ నాల్గో వర్ధంతి సందర్భంగా మంగళవారం మారుతి ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివరావు ప్రతి సంవత్సరంలాగానే ఈ ఏడాది కూడా ఎంబిబిఎస్ రెండో సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థులకు టెస్ట్ పుస్తకాలు ఉచితంగా అందజేశారు. ముందుగా శర్మ చిత్రపటానికి జంగాల సాంబశివరావు, కె.రూపస్, టి.నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య వృత్తిలో తాడేపల్లి పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఆయన అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. వైద్య వృత్తిలో తనకంటూ ఓ ప్రత్యేకత సంతరించుకున్నారని అన్నారు. తాడేపల్లి పట్టణం వరకే మాత్రమే ఎంబిబిఎస్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు రూ.40 వేలు విలువైన పుస్తకాలు అందజేశారు. ఎమ్‌టిఎంసి పరిధిలో ఇంకా ఎవరికైనా అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## ప్రజాదర్బార్‌లో లోకేష్‌కు అర్జీలు

ప్రజాశక్తి-తాడేపల్లి

మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ మంగళవారం ఉండవల్లిలోని తన నివాసంలో నిర్వహించారు. దుగ్గిరాల మార్కెట్ యార్డులో స్వీపర్ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని వీరమ్మ విజ్ఞప్తి చేశారు. శృంగారపురానికి చెందిన ఎం.చంద్రశేఖర్, పి.గౌతమ్, కె.నరసింహారావు, ఎన్.లోకేష్ నేషనల్ హైవే 5లో భాగంగా తాము భూములు కోల్పోయామని, నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. ప్రజాదర్బార్‌కు పెద్దఎత్తున తరలివచ్చిన వివిధ ప్రాంతాల ప్రజలు లోకేష్‌కు వివిధ సమస్యలపై అర్జీలు అందజేశారు. అర్జీలను స్వీకరించిన మంత్రి లోకేష్ పరిష్కారానికి కృషి చేస్తానని వారికి భరోసానిచ్చారు.

# కోట్ల మందికి ఒక్కడు అంబేద్కర్

- ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో సంఘం శరణం గచ్ఛామి ప్రదర్శన
- అంబేద్కర్ జీవితాన్ని కళ్లకు కట్టారని కళాకారులకు ప్రశంసల వెల్లువ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోట్ల మందిలో ఒక్కడు కాదని కోట్ల మందికి ఒక్కడిని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం ప్రకాష్‌నగర్‌లో గల భువనచంద్ర టౌన్‌హాల్‌లో ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో హైదరాబాద్ అభ్యుదయ ఆర్ట్స్ వారు 'సంఘం- శరణం- గచ్ఛామి' అనే నృత్య నాటక 668వ ప్రదర్శనను మంగళవారం ప్రారంభించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాభ్యాసం, ఉద్యోగం అంతా కులవివక్షల మధ్య సాగిందని అన్నారు. అంటరానితనం, కుల నిర్మూలన కోసం అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిది అన్నారు. స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా విశేష సేవలు అందించడమే కాకుండా భారత ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి? ఎలా పరిపాలన జరగాలి? అనే విషయాలను కూలంకుషంగా రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్రను ఆది నుండి అంతం వరకు ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో ప్రదర్శించిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రదర్శన అద్భుతం : ఎమ్మెల్యే అరవిందబాబు

అంబేద్కర్ జీవిత చరిత్రను, రాజ్యాంగ రచన కోసం అంబేద్కర్ పడ్డ కష్టాన్ని కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అభినందించారు. బాలోత్సవాల కమిటీకి, ప్రజానాట్య మండలికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

అంబేద్కర్ వ్యక్తి కాదు మహాశక్తి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యక్తి కాదని భారతదేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని రచించి సమాజాన్ని నడిపిస్తున్న గొప్ప శక్తి అని పల్నాడు బాలోత్సవాల కమిటీ అధ్యక్షులు ఆక్స్ఫర్డ్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ సిహెచ్ రాజగోపాల్‌రెడ్డి (రాజారెడ్డి) కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, ఎవికె దుర్గారావు మాట్లాడుతూ నాటక ప్రదర్శన ఆద్యంతం ఉత్కంఠ భరితంగా కొనసాగిందన్నారు. అంబేద్కర్ ఎదుర్కొన్న అమానవీయ ఘటనలు, అవమానాలను కళ్లకు కట్టినట్లు చూసి భావోద్వేగానికి గురయ్యామన్నారు. ప్రదర్శన ప్రతి ఒక్కరికి అర్థం అయ్యే రీతిలో పొందుపరిచిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పల్నాడు బాలోత్సవాల కమిటీ కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి టి.పెద్దిరాజు, ఎన్.కాళిదాసు, వెయ్యి మందికి పైగా పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు ప్రజా సంఘాల నాయకులు అభ్యుదయవాదులు పాల్గొన్నారు. సీనియర్ అంబేద్కర్‌గా జగ్గరాజు, గోపి, జూనియర్ అంబేద్కర్‌గా ప్రశాంత్, అంబేద్కర్ భార్య రమాబాయిగా రోజా, తల్లి బీమా భాయ్‌గా దివ్య అద్భుతంగా నటించారు. బృందాన్ని పలువురు అభినందించారు



## నేడు కౌన్సిల్ సాధారణ సమావేశం

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాలులో నిర్వహిస్తామని చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక మంగళవారం తెలిపారు. సమావేశంలో 37 అంశాలతో కూడిన అజెండాపై చర్చ ఉంటుందని, సభ్యులు విధిగా పాల్గొనాలని కోరారు.

## డిటిసి కరీంకు సత్కారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గా గుంటూరులో అత్యున్నత సేవలను అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న షేక్ కరీం ను నగరంలోని పౌర సంస్థలు మంగళవారం ఈనెల 30వ తేదీన గంటలకు ప్రాంతీయ రవాణా కార్యాలయంలో బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనచైతన్య వేదిక, అవగాహన, మానవత, నేస్తం సంస్థల ప్రతినిధులు షేక్ కరీం కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. షేక్ కరీం మాట్లాడుతూ మైనర్లు వేగంగా వాహనాలు నడుపుతున్నారని, యువత మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, పోలీసులతో కలిసి ముమ్మరంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## కౌన్సిల్ భేటీపై పీఠముడి

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. అదేరోజు సాయంత్రం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఐఎఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా కమిషనర్ చేకూరి కీర్తిని ప్రభుత్వం బదిలీ అయ్యారు. రాజమండ్రి కమిషనర్ కొత్తమాసు దినేష్‌కుమార్‌ను గుంటూరు కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కొత్త కమిషనర్ దినేష్‌కుమార్ ఇప్పటి వరకు బాధ్యతలు స్వీకరించలేదు. ఇప్పటి వరకు నెల్లూరు, రాజమండ్రి కమిషనర్లుగా పనిచేసిన ఆయన మరోసారి గుంటూరు కమిషనర్‌గా పనిచేసేందుకు ఆసక్తి చూపడం లేదని తెలిసింది. ట్రాన్స్‌కో జెఎండిగా బదిలీ అయిన చేకూరి కీర్తి కమిషనర్ బాధ్యతల నుంచి రిలీవ్ కావడంతో ఆమె స్థానంలో కార్పొరేషన్ ఎస్ఇ శ్యాం సుందర్‌ను ఇన్‌ఛార్జి కమిషనర్‌గా నియమించినా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించలేదు. దీంతో 10 రోజులుగా కమిషనర్ రాకపై కూడా సందిగ్ధం కొనసాగుతోంది.

గత ఫిబ్రవరిలో కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ, మార్చి 11న కౌన్సిల్ సమావేశం జరిగింది. తరువాత ఎన్నికల కోడ్ రావడంతో ఇప్పటి వరకు ఈ రెండు సమావేశాలు జరగలేదు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కౌన్సిల్ సమావేశం, ప్రతి నెలా స్టాండింగ్ కమిటీ భేటి జరగాల్సి ఉన్నా దాదాపు 4 నెలల పాటు ఈరెండు సమావేశాలు జరగలేదు. ప్రస్తుతం నగరంలోని సమస్యలపై మేయర్ కావటి మనోహర్ నాయుడు స్పందించడం లేదు. ఆయన నగరంలో పర్యటనలు చేయడం లేదు. ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నశీర్ అహ్మద్ నగరంలో పర్యటిస్తూ అధికారులకు తగిన ఆదేశాలు ఇస్తున్నారు. కౌన్సిల్ భేటి జరిగితేనే అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని ప్రస్తుతం ఈ సమావేశాలు జరగకపోవడం వల్ల గత నాలుగు నెలలుగా కొత్త పనులు ఏవీ మంజూరు కాకుండా పోయాయని అధికార వర్గాలు తెలిపాయి. కౌన్సిల్ సమావేశం జరపనందుకు మేయర్ నిరసన తెలిపిన రోజు గుంటూరులో ఉన్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఈ పరిణామాలపై స్పందించేందుకు నిరాకరించారు. ఈనెల 21న ఆయన మునిసిపల్ అధికారులతో సమీక్షించినా మేయర్‌ను ఆహ్వానించలేదు. ప్రస్తుతం కొత్త కమిషనర్ వస్తే తప్ప కౌన్సిల్ సమావేశం జరిగే పరిస్థితి లేదు.

కేంద్ర మంత్రి, స్థానికంగా ముగ్గురు ఎమ్మెల్యేలు టిడిపికి చెందిన వారు కాగా కౌన్సిల్‌లో వైసిపికి ఆధిపత్యం ఉండటంతో ప్రస్తుతం కమిషనర్‌గా విధులు నిర్వహించేందుకు కొంత మంది అధికారులు అయిష్టత చూపుతున్నారు. ఈ పరిస్థితుల్లోనే కమిషనర్‌గా నియమితులైన దినేష్‌కుమార్ గుంటూరు రాలేదని చెబుతున్నారు. దినేష్‌కుమార్ బాధ్యతలు స్వీకరించకపోవడం వల్ల ప్రభుత్వం మరో ఐఎఎస్ అధికారిని నియమించే అవకాశం ఉంది. మరో రెండు రోజుల్లో కొత్తమాసు దినేష్‌కుమార్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించకపోతే మరో సీనియర్ ఐఎఎస్ అధికారిని కమిషనర్‌గా నియమించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు తెలిసింది. ఐఎఎస్ కాకుండా మునిసిపల్ పరిపాలన శాఖకు చెందిన అధికారులను నియమిస్తే పరిపాలన అస్తవ్యస్తం చేస్తారనే విమర్శలు లేకపోలేదు. 2018లో టిడిపి ప్రభుత్వ హయాంలో చల్లా అనూరాధ కమిషనర్‌గా ఉండగా గుంటూరులో డయేరియా ప్రబలి 22 మంది చనిపోగా వేలాది మంది అస్వస్థతకు గురయ్యారు. దీంతో అప్పట్లో టిడిపి ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చిందని ఆ పార్టీకి చెందిన కొంత మంది ఐఎఎస్ అధికారులనే నియమించాలని ప్రభుత్వ పెద్దలకు సూచించినట్టు తెలిసింది. ఇప్పటి వరకు కమిషనర్‌గా పనిచేసిన చేకూరి కీర్తి రాజకీయ వత్తిడి ఉన్నా రాజీలేకుండా పనిచేశారు. పారిశుధ్య మెరుగుదల విషయంలో క్షేత్రస్థాయి నుంచి అనేక సంస్కరణలు అమలు చేయడం కొంత మంది వైసిపి ప్రజాప్రతినిధులకు, నాయకులకు మింగుడుపడలేదు.

CITY CHALAPATHI Institute of Technology AUTONOMOUS
A. R. Nagar, Mothadaka, Guntur, A.P. - 522016
NAAC GRADE A | NBA CSE ECE CIVIL | Permanently Affiliated to JNTUK | Recognised under 2(f) & 12(B) of UGC ACT 1956

ADMISSIONS INTO CATEGORY "B" SEATS 2024-2025

Applications are invited from eligible candidates for admissions into category "B" seats in the following Engineering courses.

| COURSES / BRANCH | CSE | ECE | CAI | CSD | CSC | AIM | CIV |
|---|---|---|---|---|---|---|---|
| B.Tech | 108 | 36 | 54 | 54 | 18 | 36 | 18 |
| M.Tech | 6 | - | - | - | | - | 7 (SE) |

Application forms can be directly collected from the college office or can be downloaded from website. Filled applications with relevant certificates and registration fee of Rs. 500/- should be submitted in college office in person on or before 05/08/2024. The admissions will be made based on the guidelines issued by APSCHE. For details contact: 9505505566.

PRINCIPAL

## ఇళ్లల్లో చోరీ కేసుల్లో ఒకరు అరెస్టు

### రూ.3.5 లక్షల సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇళ్లలో చోరీకి పాల్పడే నాగరాజ్ కాలనీకి చెందిన ఎర్ర సాని రాజు అనే వ్యక్తిని పాత గుంటూరు పోలీసులు ఆధ్వర్యంలో సిసి ఓటేజ్ ఆధారంగా అరెస్టు చేసి సుమారు మూడున్నర లక్ష విలువైనసొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాత గుంటూరు పోలీస్ స్టేషన్ లో సి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో చోరీ జరిగిన సంఘటన వివరాలను తెలిపారు. రమేష్ బాబు మాట్లాడుతూ పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతారాం నగర్ నాలుగో లైన్ కు చెందిన కల్లూరు వేణుగోపాల్ ఈనెల 27వ తేదీ తెల్లవారుజామున సుమారు ఒకటిన్నర గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి కొన్ని బంగారు వస్తువులతో పాటు చోరీకి గురి అయింది. విషయం తెలుసుకున్న ఇంటి యజమాని కల్లూరు వేణుగోపాల్ పాత గుంటూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. సిఐ రమేష్ బాబు, తూర్పు విభాగము ఎఎస్పి నాచికట్ షెల్కీ సహకారంతో సిబ్బందిని రెండు బందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా క్రైమ్ విభాగపు అదనపు ఎస్ వి కే శ్రీనివాసరావు సూచనలు సలహా మేరకు సీసీ ఫుటేజ్ ద్వారా కదలికలు తెలుసుకొని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తమదైన శైలిలో విచారించిన తర్వాత నిందితుడు చోరీ చేసినట్టు అంగీకరించాడు. నిందితుడు ఎర్ర సాని రాజును అరెస్టు చేసి తన నుంచి సుమారు రెండున్నర లక్ష విలువైన సొత్తును స్వాధీనం చేస్తున్నట్టు తెలిపారు. ఎస్సై అమరవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

### మిర్చి నిల్వలు

| | | బ్యాగులు |
|---|---|---|
| మిర్చి దిగుమతి | : | 47,204 |
| మిర్చి ఎగుమతి | : | 45,472 |
| మిర్చి నిల్వ | : | 17,480 |

### మిర్చి ధరలు

| | రూపాయలలో |
|---|---|
| 334 | 8,000 - 15,500 |
| నెం.5 | 10,000 - 14,000 |
| 273 | 9,500 - 12,500 |
| 341 | 8,500 - 16,500 |
| 4884 | 10,000 - 10,000 |
| సూపర్ 10 | 15,000 - 15,000 |
| | నాన్ ఎసి |
| తేజ | 8,000 - 18,500 |
| బడిగి | 9,000 - 14,500 |
| దేవనూరు డీలక్స్ | 8,000 - 12,500 |
| తాలుకాయలు | 4,500 - 12,000 |
| | ఎసి |
| 334 | 10,000 -15,000 |
| నెం.5 | 12,000 -12,000 |
| 273 | 11,300 - 14,000 |
| 341 | 9,500 - 14,500 |
| 4884 | 11,500 - 16,000 |
| తేజ | 10,300 - 18,400 |
| బడిగి | 9,000 - 12,800 |
| దేవనూరు డీలక్స్ | 9,000 - 15,000 |
| తాలుకాయలు | 5,000 - 11,000 |

## గుర్తుతెలియని యాచకుడి మృతి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక చెంచుపేట జెండా చెట్టు బజార్లో 55 ఏళ్ళ యాచకుడు మృతి చెందిన ఘటన మంగళవారం కలకలం రేపింది. తెనాలి మూడవ పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మతుడు చెంచుపేట జెండా చెట్టు బజార్లో గత కొంతకాలంగా యాచిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. బిక్షాటన చేసి వచ్చిన దానితో పొట్ట నింపుకుని, అక్కడే ఉన్న దుకాణాల అరుగులపై రాత్రి పూట సేదతీరడం ఇతని దినచర్య. అర్థరాత్రి సమయంలో అరుగుపై నుంచి ప్రమాదవసాత్తు కాల్వలో పడి మతిచెంది ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసి మతదేహాన్ని తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు 3వ పట్టణ ఎస్ఐ ఎన్ ప్రకాశరావు తెలిపారు.

ఘటన స్థలంలో వివరాలు సేకరిస్తున్న 3 టౌన్ ఎస్సై ప్రకాశరావు

## ఆత్మహత్యాయత్నం చేసిన యువకుని మృతి

ప్రజాశక్తి - పొన్నూరు

వ్యాసనాలకు బానిసై మద్యం సేవిస్తూ కుటుంబ సభ్యుల పై ఘర్షణ పడుతున్న భర్త పారి. వాసు ను అడ్డుకోబోయిన కొడుకు ఈశ్వర్ గిరిధర్ (18) విచక్షణ రహితంగా కొట్టి దుర్భషా లాడిన ఉదాంతం ఇది స్థానిక రూరల్ పోలీసుల కథనం ప్రకారం పొన్నూరు మండలం నండూరు గ్రామానికి చెందిన పారి. వాసు తరచూ మద్యం సేవిస్తూ కుటుంబ సభ్యులతో ఘర్షణ పడు తుంటాడు. సోమవారం సాయంత్రం దినవార కార్యక్రమనికి వెళ్లి ఇంటికి మద్యం సేవించి వచ్చాడు ఇదేమిటని భార్య వరలక్ష్మి కుమారుడు ఈశ్వర్ గిరిధర్‌తో వివాదానికి దిగి భార్య పై చేయి చేసుకున్నాడు మనస్తాపానికి గురైన కుమారుడు పొలానికి కొట్టడానికి తెచ్చిన గడ్డి మందును సేవించాడు. పంచంలో పడుకొని ఉన్న గిరిధర్ ను తన తల్లి ఏమిటని అడిగింది. విషయాన్నీ తెలియచేసాడు. దీంతో పొన్నూరు ప్రైవేట్ ఆసుపత్రి కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మతి చెందాడు. తల్లి వరలక్ష్మి రూరల్ పోలీ సులకు చేసిన ఫిర్యాదు మేరకు యస్ ఐ భార్గవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## ఖననం చేసిన కౌలురైతు మృతదేహానికి పోస్టుమార్టం

ప్రజాశక్తి-పత్తిపాడు

ఈ నెల 26న ధూపాటి శివయ్య (56)అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మృతి చెందిన విషయం విధితమే అయితే వారు పోస్టువ ార్టం చేయకుండా మృతదేహాన్ని పూడ్చి పెట్టారు. మృతుని భార్య ధూపాటి ముత్తమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయ డంతో అధికారులు మంగళవారం ప్రత్తిపాడు తహశీల్దార్ కె.రవిబాబు ప్రత్తిపాడు ఇన్చార్జ్ ఎస్సై రవీంద్రబాబు, పోస్టుమార్టం గుంటూరు మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం ప్రక్రియను చేపట్టారు.

ముత్తమ్మతో మాట్లాడుతున్న తహశీల్దార్

## అటవీశాఖాధికారులపై దాడి చేసిన వారిపై చర్యలు

### డిఎస్‌పి సిహెచ్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల వన్యప్రాణి విభాగ అటవీశాఖ అధికారులపై దాడి చేసిన వారిలో ప్రధాన నిందితులను ఆరెస్టు చేశామని, మరి కొందరిని ఆరెస్టు చేయాల్సి ఉందని గురజాల డిఎస్పి సిహెచ్ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక రూరల్ పోలీసుస్షేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ సోమవారం ఉదయం వెల్దుర్తి మండలం గోట్టిపాళ్ళ వద్ద వన్యప్రాణిని ఆక్రమ రవాణ చేస్తున్నారనే సమాచారంతో నిందితులను పటుకునేందుకు వెళ్ళిన అటవీశాఖ అధికారులపై దాడి ఘటన గురించి వివరించారు. సదరు కేసులో అటవీశాఖ వారు ఆరెస్టు చేసిన వారు కాకుండా, మరి కొంత మందిని ఆరెస్టు చేశామని వివరించారు. ఇంకొంత మందిని విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా మాచర్లలో జరిగిన హింస వలన దేశ వ్యాప్తంగా మాచర్ల పేరు ప్రచారం జరిగిందన్నారు. గతంలో రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గి అధికారులు వ్యహరించటం వలన అంత నష్టం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోమంటుందన్నారు. పట్టణంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని, ప్రజలు ఆందోళన చెందుతున్నారని విలేఖరులు ప్రశ్నించగా నిఘా పెంచినట్లు తెలిపారు. అదనపు సిబ్బంది వచ్చారని, వారితో సర్కిల్ పరిధిలో నిఘా ఉం టుందని వివరించారు. సమావేశంలో ఇన్‌చార్జీ సిఐ పి బాలజీ, వెల్దుర్తి ఎస్ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి- క్రోసూరు

క్రోసూరు మండల పరిధిలోని విప్పర్ల గ్రామం నందు గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు సివిల్ మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులలో మిగిలిఉన్న సీట్లను స్పాట్ అడ్మిషన్ విధానంలో ఈ నెల 31 వ తేదీన భర్తీ చేస్తారని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. 10 వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరు ఈ స్పాట్ అడ్మిసిన్ కు అర్హులు. కావున అభ్యర్థులు వారి యొక్క ఒరిజినల్ సర్టిఫికేట్లతో జూలై 31 వ తేదిన వ్యక్తిగతంగా స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు హాజరు కావాలని తెలిపారు. ప్రవేశం పొందిన అభ్యర్థులు పూర్తి ఫీజు రూ.4,700తో పాటు కౌన్సిలింగ్ ఫీజు రూ.1,100 , ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.350 చెల్లించవలసి ఉంటుందని అన్నారు. వివ రాల కోసం జనరల్ హెడ్ ఆఫ్ సెక్షన్ 944061 3009 ను సంప్రదించాలని తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి -అచ్చంపేట

రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడు తున్న మూడు ఇసుక ట్రాక్ట ర్లను అచ్చంపేట పోలీ సులు పట్టుకున్నారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ దుర్గారావు మాట్లాడుతూ సోమవారం రాత్రి పెట్రో లింగ్ నిర్వహిస్తుండగా మూడు ట్రాక్టర్లు ఇసుక రవాణాలకు పాల్పడుతున్నారన్నారు పట్టుబడిన వాహ నాలపై కేసు నమోదు చేసినట్లు ఆయన విలేకరులకు తెలిపారు

**CHANGE OF NAME**

I, ITHA RAJESWARI
W/o.SEGU NAGESWARA RAO(Old Name)
Resident of 24-213,Vinukoda,
Palnadu District, Andhra Pradesh.
I have changed my name as
SEGU RAJESWARI W/o. SEGU
LAKSHMI NAGESWARA RAO(New Name)
Here after my name is known as
SEGU RAJESWARI W/o. SEGU
LAKSHMI NAGESWARA RAO(New Name)

**CHANGE OF NAME**

I, SEGU NAGESWARA RAO
S/o.SEGU VENKATA NARASIMHAM(Old Name)
Resident of 24-213, Patha Market Bazar,
Vinukonda,Palnadu District, Andhra Pradesh.
I have changed my name as
SEGU LAKSHMI NAGESWARA RAO
S/o. SEGU VENKATA NARASIMHAM(New Name)
Here after my name is known as
SEGU LAKSHMI NAGESWARA RAO
S/o. SEGU VENKATA NARASIMHAM(New Name)

**ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది**

పల్నాడుజిల్లా, చిలకలూరిపేట మండలం, ఆర్/ఓ. తూర్పు మాలపల్లి, డోర్ నెం.11-401కు చెందిన గొల్ల మోషి తండ్రి : జక్రయ్య అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా ములకలూరులో సర్వే నెం. 500/B1లో కొనుగోలు చేసి నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ పొందిన డాక్యుమెంట్ నెం. 11336/2012 గల ఒరిజినల్ దస్తావేజు ది. 29-7-2024వ తేదీన ములకలూరు నుండి బస్సులో నరసరావుపేట వెళుతుండగా మార్గమధ్యంలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెదికిననూ దొరకలేదు. డాక్యుమెంటు ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్‌లో లేదా ఫోన్ నెం. 9000063435 లో సంప్రదించగలరు. సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికి వాటిని దుర్వినియోగ పరిస్తే చట్టపరంగా నేను తీసుకును చర్యలకు బాధ్యులగుదురు.

**ఒరిజినల్ మార్కుల జాబితా పోయినది**

పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం అంచులవారి పాలెం గ్రామానికి చెందిన వరిచర్ల వెంకటశివరావు తండ్రి హనుమాన్ బాబు కు సంబంధించిన 10వ తరగతి ఒరిజినల్ మార్కుల జాబితా పోయినది. పిడుగురాళ్ల నుండి రాజుపాలెం వస్తుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
వరిచర్ల వెంకటశివరావు, తండ్రి హనుమాన్ బాబు,
అంచులవారిపాలెం, రాజుపాలెం మండలం
పల్నాడు జిల్లా

**దస్తావేజులు పోయినవి**

పెనుమత్స సాయిబాబు రాజు, తండ్రి. సుందర రామరాజు, డోరునెం.43-106/1-51ఎ, ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ అర్బన్, ఇందిరా నాయక్ నగర్, అజిత్ సింగ్ నగర్, దాబకోట్ల సెంటర్ కాపురస్తుడైన నాతాలుకు ఆస్థి లింకు ఒరిజినల్ దస్తావేజులు జనరల్ పవర్ఆఫ్ అటార్ని దస్తావేజులు 1). 131/1989, 2). 132/1989. సబ్ రిజిస్ట్రారు ఆఫీసు మంగళగిరి, తేది. 29-07-2024లు ఉండవల్లి సెంటర్ నందుగల జిరాక్స్ సెంటర్లో కాపీలు తీయించుటకు వెళ్ళగా, దస్తావేజులు కవరు నుంచి పై రెండు దస్తావేజులు ఒరిజినల్లు జారిపోయినవి. సదరు దస్తావేజు నాకుగల ఆస్థి 1). మంగళగిరి మండలము, నవులూరుగ్రామ డి.నెం. 783/ఎ ఎర్రబాలెం గ్రామ సమీప డోరునెం.11-174 ప్లాట్ నెం.59తూర్పు 213 చ.గ. ఖాళీ నివేశన స్థలము మరియు 2). డిటో గ్రామము, డిటో సర్వేనెం, డిటో డోరునెంసమీపమునగల ప్లానెం.59 పడమర 160 చ.గ. ఆస్థి తాలుకు అయివున్నవి. సదరు విషయమై తాడేపల్లి పోలీసు వారికి రిపోర్టు యిచ్చియున్నాను. సదరు పై దస్తావేజు ఎవ్వరికైన దొరికనచో నాకు గాని, తాడేపల్లి పోలీసు స్టేషను వారికి గాని అందచేసి తగు పారితోషికము పొందగలరు.

మంగళగిరి,
ది.31-07-2024

ఇట్లు
పెనుమత్స సాయిబాబు రాజు
తండ్రి. పెనుమత్స సుందరరామరాజు
డోరునెం.43-106/1-51ఎ, దాబకోట్ల సెంటర్
ఇందిరా నయక్ నగర్, అజిత్ సింగ్ నగర్
ఎస్.టి.ఆర్. జిల్లా, విజయవాడ అర్బన్,
సెల్ నెం. 9573428169

CHALAPATHI INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY

CHALAPATHI
INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
(AUTONOMOUS)
Chalapathi Nagar, Lam, GUNTUR – 522034
(Accredited by NAAC with 'A' Grade, An ISO 9001-2015 Certified)
(Approved by AICTE, Affiliated to ANU)
Phone: 0863-2524112, 113 www.chalapathiengg.ac.in

**ADMISSIONS INTO CATEGORY "B" SEATS FOR A.Y 2024-2025**

Applications are invited from eligible candidates for admissions into category "B" seats in the following Engineering courses.

| COURSES / BRANCH | CSE | ECE | CAI | CSD | CSC | CSM | CSIT | EEE | CIV |
|---|---|---|---|---|---|---|---|---|---|
| B.Tech | 54 | 54 | 18 | 18 | 18 | 18 | 27 | 18 | 9 |
| M.Tech | 6 | 6 (VLSI&ESD) | - | - | | - | - | - | - |

Application forms can be directly collected from the college office or can be downloaded from website. Filled applications with relevant certificates and registration fee of Rs. 500/- should be submitted in college office in person on or before 05/08/2024.The admissions will be made based on the guidelines issued by APSCHE. For details contact: 9848083358.

PRINCIPAL

## వార్డుల్లో సమస్యలు వెంటనే పరిష్కరించండి

**మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**

ప్రజాశక్తి-వినుకొండ

పట్టణంలోని 32 వార్డుల్లో ప్రజల మౌలిక వస్తువులకు సంబంధించిన సమ స్యలను వెంటనే పరి ష్కరించాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మున్సిపల్ అధి కారులను ఆదేశించారు. మంగళవారం కౌన్సిల్ హాల్లో చైర్మన్ డాక్టర్ దస్తగిరి అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వార్డుల్లో నెలకొన్న విద్యుత్,తాగునీటి సమస్యలను పరిష్కారానికి ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ప్రతి వార్డులో ఆయా శాఖల అధికారులు పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. పట్నంలోని అనేక చోట్ల లో వోల్టేజీ సమస్య ఉందని కౌన్సిలర్లు కౌన్సిల్ దష్టికి తీసుకొచ్చారని వెంటనే లోవాల్టేజీసమస్య పరిష్కారానికి కషి చేయాలని వార్డుల్లో కౌన్సిలర్ సహకరించాలని సూచించారు. నాగార్జునసాగర్ డ్యాం డెడ్ స్టోరేజ్ లో ఉన్నప్పటికీ ప్రజలకు తాగునీరు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో సాగర్ జలాలను చెరువులకు నింపడం జరిగిందన్నారు. పట్టణ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు రూ.40 లక్షల రూపాయలు నిధులు ఇచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారులకు టిడ్కో గృహాలను త్వరలో అందజేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో కోతులు, కుక్కలు, ఆవుల బెడద ఉందని పలువురు కమిషనర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని పట్టించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలక్ట్రికల్ అధికారుల అవినీతి పెరిగిపోయిందని, ఇల్లు కట్టుకునే వాళ్ల మీటర్ కి అప్లై చేస్తే రూ.50 వేలు లంచం అడుగుతున్నారని, ఎలక్ట్రికల్ అధికారులకు తెలియజేస్తే చర్యలు తీసుకోవడం లేదని 32 వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి ఫిర్యాదు చేశారు. రాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఐదో వార్డులో పలుచోట్ల పైపులైను పగిలిపోయి మురుగునీరు వస్తుందని వెంటనే పరిష్కరించాలని ఆ వార్డు కౌన్సిలర్ అంజలీదేవి కోరారు. సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా పట్టణంలోని అన్ని వార్డుల్లో పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను సూచించారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం కొత్తపల్లి గ్రామంలో గల 3 అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. నరసరావుపేట కష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ కోమటినేని నాసరయ్య ఆ గ్రామంలో గల 3 అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన స్వగ్రామంలో అంగన్వాడీ కేంద్రములలో విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సూచనల ప్రకారము కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లిఖార్జునరావు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిడబ్ల్యూడి కాలనీలో అక్రమ నిర్మాణాలను కూల్చేస్తాం

- అధికారులు వివరాలు సేకరించాలి
- పనులు చేయకుండా బిల్లులు పొందిన వారి వివరాలు ఇవ్వండి
- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి

మాచర్ల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి-మాచర్ల

గత ప్రభుత్వ హయాంలో నేతల అనుచరులకు వారి రాజకీయ అవసరాల కోసం ప్రభుత్వ స్థలాలను అడ్డగోలుగా పంచిపెట్టారని వాటి అన్నింటిపై విచా రణ జరుపుతామని, సదరు స్థలాలలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో చైర్మన్ మాచర్ల చినఏసోబు అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. సమావేశానికి ఎక్స్అఫిషియో సభ్యునిగా బ్రహ్మనందరెడ్డి హాజరయ్యారు. సమావేశంలో గత 3 సంవత్సరాలలో కనిపించని కొత్త దృశ్యం ఒకటి కనిపించింది. మాచర్ల పురపాలక సంఘ ఎన్నికల సమయంలో అప్పటి ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి తనదైన శైలిలో ప్రతిపక్షం లేకుండా చేసి 31 మంది కౌన్సిలర్ అభ్యర్థులను ఎన్నిక ఏకగ్రీవం అయ్యేలా చేశారు. దీంతో మున్సిపల్ కౌన్సిల్ మొత్తం వైసిపి సభ్యులతో నిండింది. తాజాగా గత సాధారణ ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారడంతో వైసిపి కౌన్సిలర్లలో కొందరు టిడిపిలో చేరారు. సోమవారం ఎమ్మెల్యే సమక్షంలో చేరిన 8 మంది కౌన్సిలర్లు ఈ సమావేశంలో టిడిపి కండువాలు వేసుకోని కూర్చోవటంతో సభలో కొత్త దృశ్యం కనిపించింది. కౌన్సిల్ సమావేశం చాల కాలం తరువాత వాదోప వాదనలు, ఆరోపణలతో మార్మోగింది. ముందుగా కౌన్సిలర్ మదార్‌సాహెబ్ మాట్లాడుతూ పిడబ్ల్యూడి కాలనీలో స్థలాలు అతి ఖరీదైవని వివరించారు. స్థానిక పేదలకు ముఖ్యంగా పిడబ్ల్యూడి కాలనీ పేదలకు కాకుండా పొరుగు ఊర్లకు చెందిన వైసిపి నాయకులకు ఇచ్చారని వివరించారు. అక్కడ చాలా మంది ఆక్రమంగా ఇళ్ళు నిర్మించుకున్నారని మున్సిపల్ అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.

మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి వినాయకునిగుట్టలో మున్సిపల్ అనుమతులు లేకుండా ఇళ్ళు నిర్మిం చారని, చాలాఇళ్ళను జెసిబిలతో కూల్చివేశారని వివరించారు. ఇప్పుడు పిడబ్ల్యూడి కాలనీలో అక్రమంగా నిర్మించిన ఇళ్ళను ఎందుకు కూల్చకూడదని ప్రశ్నించారు. పురపాలక సంఘంలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని తమ దృష్టికి వచ్చిందని, పనులు చేయకుండానే బిల్లులు మార్చుకున్నారని కరోనా సమయంలో కూలీలను పెట్ట కుండానే, కూలీల పేరుతో లక్షల రూపాయలు కాజేశారని, నిమ్మగడ్డ నవీన్‌క్రిష్ణ పేరుతో రూ.2 కోట్ల పనులు జరిగాయన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారి నాగేశ్వరరావు వివరణ ఇస్తూ జగనన్న కాలనీగా లే ఆవుటొ వేసి అక్కడ స్థలాలు ఇచ్చారని చెప్పారు. ఎమ్మెల్యే జోక్యం చేసుకుంటూ జగనన్న కాలనీ అంటే నిబం ధనలు ఉంటాయని, సెంటు, సెంటున్నరలో ఇళ్ళు నిర్మించు కోవాలని, 4 సెంట్లు, 5 సెంట్లలో రెండు అంత స్థుల బిల్డిం గ్‌లు ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణలను గుర్తించి వాటిని కూల్చివేయాలని, లేకపోతే మరి కొందరు మరోచోట కట్టుకుంటారని అన్నారు. వెంటనే విచారణ జర పాలని నివేదిక ఇవ్వాలని అధి కారులను ఆదేశించారు. అవినీతికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు వెంటనే అంద జేయాలని ఆదేశించారు. టిడ్కో గృహాలపై త్వరలోనే నిర్ణయాలు ఉంటాయని స్పష్టం చేశారు. జగనన్న కాలనీలో రహదారుల వెడల్పు తక్కువగా ఉందని తన దృష్టికి వచ్చిందని, వాటిని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధికి తగిన సలహాలు ఇస్తే స్వీకరిస్తామన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కమీషనర్ దేవళ్ళ వెంకటదాసు, డిఇ మధుసూదన్‌రావు, ఎఇలు అదిత్య పాల్గొన్నారు.

## 'బిపి పెరిగి ఆసుపత్రికెళితే పట్టించుకోలేదు'

### చిలకలూరిపేట మున్సిపల్ సమావేశంలో ఫిర్యాదుల వెల్లువ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కౌన్సిలర్ల ఫిర్యాదులతో మున్సిపల్ సమావేశం దద్దరిల్లింది. మంగళవారం చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్మన్ షేక్ రఫాని అధ్య క్షతన ఉదయం పదకొండు గంటలకు జరిగింది. ఎజెండా చదవడటం పూర్తి కాగానే వైసిపికి చెందిన కౌన్సిలర్ వడితే కోట్యా నాయక్ మాటాడుతూ తనకు బిపి పెరిగి వైద్యం చేయించుకుందామని పట్టణంలోని 100 పడకల ప్రభుత్వాసుపత్రికి వెళితే మూడు గంటల పాటు తనను పట్టించుకున్న నాథుడే లేడని వాపోయారు. వార్డు కౌన్సి లర్ అయిన తనకే ఇలా ఉంటే సామాన్యులకు అందే వైద్యసేవలు ఇంకా ఎలా ఉన్నాయోనని విమర్శించారు. రోగికి కనీసం సమాధానం చెప్పే నాథుడే కరువయ్యారని మండి పడ్డారు. ఈ విషయమై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన వార్డు పరిధిలో ప్రైవేటు వ్యక్తులు స్థలం దానం చేసినా, ప్రభుత్వ భవనాలు నిర్మించటం లేదని, పట్టణంలో ఆక్రమణలు పెరిగిపోయాయని కనీసం నడవాలన్న ఇబ్బంది పడాల్సి వస్తోందని అన్నారు. చైర్మన్ రఫాని సమాధానం చెబుతూ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంటెంట్ వచ్చే మున్సిపల్ సమా వేశానికి హాజరయ్యేలా చూడాలని కమిషనర్‌కు సూచించారు. శిలా ఫలాకాల ఏర్పాటు వచ్చే సమావేశం నాటికి తేలుస్తానని హామీ ఇచ్చారు. పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ ఆక్రమణలు తొలగించాలని, కుక్కల బెడదను పరిష్కరించాలని అన్నారు. వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణ మురుగు గణపవరం రహదారిని ముంచెత్తుతోందని, గాంధీపేట తదితర చోట్ల లీకుల సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే పరిష్కరించాలని కోరారు.

**ప్రాధాన్యత అంశాల వారీగా సమస్యల పరిష్కారం**

కమిషనర్ సిహెచ్ గోవిందరావు మాట్లాడుతూ తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, దోమల నియంత్రణ ఇలా అంశాల వారిగా వచ్చే సమస్యలను ముందుగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

## అన్ని వార్డుల సమగ్రాభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పాటుపడతానని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం తొలిసారిగా ఎక్స్ అఫిషియో సభ్యుడి హోదాలో మున్సిపల్ కార్యాలయానికి ఆయన వెళ్లారు. మున్సిపల్ చైర్మన్ రఫాని, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ గోవిందరావు, అధికారులు స్వాగతం పలికారు. రఫాని మాట్లాడుతూ ఎమ్మెల్యేకు అన్ని విధాలా సహకరిస్తామని చెప్పారు. అనంతరం పుల్లారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని నియోజకవర్గాల్లోకి చిలకలూరిపేటని అభివృద్ధి పదంలో నిలిపి, టాప్ టెన్ లో ఉంచడమే తన లక్ష్యం అని చెప్పారు. ప్రజలకు అందు బాటులో ఉండి అభివృద్ధి చేసే విధంగా పనులు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి ఆదేశాలు జారీ చేశారు.

## సాతులూరి కల్యాణ్‌కు సిపిఎం, సిఐటియు నివాళి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

సాతులూరి కల్యాణ్ (44) మృతి సిపిఎం, సిఐటియులకు తీరని లోటు అని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ అన్నారు. మంగళ వారం కల్యాణ్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విజయకుమార్ మాట్లాడుతూ కల్యాణ్ చక్రవర్తి పార్టీ సానుభూతి పరులని, భవన నిర్మాణ రంగంలో చురుగ్గా పని చేసే వారని కొనియాడారు. ఈయన అనేక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న విషయాన్ని ప్రస్తావించారు. కల్యాణ్ చక్రవర్తి మృతికి తీవ్ర సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు సాను భూతి తెలిపారు. మనోధైర్యంతో ఉండాలని చెప్పారు. మంగళవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించినట్లు ఆయన కుటుంబసభ్యులు

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

సాతులూరి కల్యాణ్ చక్రవర్తి

తెలిపారు. కల్యాణ్ పుట్టిన తేదీ,మరణించిన తేదీ ఒకటే కావడం దురదృష్టకరమన్నారు. కొంత కాలంగా ఉదర సమస్యలు కారణంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నట్లు చెప్పారు. తూర్పు పల్లెలో ని ఆయన స్వగృహంలో మంగళవారం తెల్లవారుజామున మరణించారని అన్నారు. కల్యాణ్ భార్య కూడా మరణించారని, ఆయనకు ఒక్కడే కుమారుడని ఐఐటి చదువుతున్నాడని అన్నారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రాధాకష్ణ, చిలక లూరిపేట పట్టణ కార్యదర్శి పేరు బో యిన వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు పోపురి సుబ్బారావు, నూతలపాటి కాళిదాసు,శంకర్రావు, సాంబయ్య, పద్మారావు, ఎం విల్సన్, బి కోట నాయక్, తీయగూరు ప్రతాప రెడ్డి, సాతులూరి లూథర్, ఫైరోస్ పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణలో తాగునీటి పాత్ర కీలకం

**ప్రజాశక్తి-మాచర్ల :** ఆరోగ్య పరిరక్షణలో మంచినీటి పాత్ర కీలకమని ఎంపిడిఓ సరోజినీదేవి అన్నారు. జలశక్తి అభియాన్, నారి శక్తి సే జలశక్తి కార్యక్రమంలో భాగంగా నీటి పొదుపు, సంరక్షణ గురించి స్లోగన్‌లతో మండల పరిధిలోని గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. విస్తరణ అధికారి కోటేశ్వరరావు, ఐటిడిఏ ప్రత్యేక అధికారి ఎంవి రాజు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు సామాజిక స్పృహ అవసరం

## ఎస్‌బిపి ట్రస్ట్ నగదు ప్రోత్సాహక బహుమతి ప్రదానోత్సవ సభలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, వైద్యులు

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

విద్యార్థులు చిన్ననాటి నుండే చదువుతోపాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని వక్తలు సూచించారు. సింహాద్రి బసవ పున్నయ్య 32వ జయంతి సందర్భంగా మండలంలోని చినకాకాని హైస్కూల్‌లో గతేడాది పదో తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతుల ప్రధానోత్సవ సభను ఎస్‌బిపి ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళశారం నిర్వహించారు. సభకు హైస్కూల్ హెచ్‌ఎం కె.శాంతమ్మ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ డివైఎఫ్‌ఐ నాయకులు సింహాద్రి బసవపున్నయ్య మాదిరి విద్యార్థులంతా సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలంటే ప్రేమను, మంచి విషయాల పట్ల ఆలోచన దక్పథాన్ని అలవర్చుకొని క్రమశిక్షణతో మెలగాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివి ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. బస్సు పున్నయ్య ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి తల్లిదండ్రులు, ఎస్‌బిపి ట్రస్ట్ చేస్తున్న కృషిని అభినందించారు. ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కెవిఎస్ సాయిప్రసాద్ మాట్లాడుతూ చదువుతోపాటు నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. ఆరోగ్యంగా ఉండాలని, పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పుకోవాలని సూచించారు. టిడిపి నాయకులు గాదె పిచ్చిరెడ్డి మాట్లాడుతూ విద్యలో చిన్నారులను ప్రోత్సహించేందుకు ఎస్‌బిపి ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. డాక్టర్ రామిరెడ్డి నర్సిరెడ్డి మాట్లాడుతూ భావి పౌరులుగా ఎదగడానికి కావాల్సిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మాజీ ఎంపిటిసి ఈదా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ హైస్కూల్ అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. విద్యలో మరింతగా రాణించాలని చెప్పారు. అనంతరం విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అతిథులు అందజేశారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తదితరులు

పంప్‌సెట్ ప్రారంభోత్సవం

### మోటారు బహూకరణ

విద్యార్థుల సౌకర్యార్థం హైస్కూల్‌కు ఎస్‌బిపి ట్రస్ట్ ఆధ్వర్యంలో సబ్మెర్సిబుల్ పంప్‌సెట్‌ను బహూకరించగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు ప్రారంభించారు. డాక్టర్ రామి రెడ్డి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షలను, వైద్య పరీక్షలతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పాఠశాలకు ఫస్ట్ ఎయిడ్ కిట్ బ్యాక్సను బహుకరించారు. కార్యక్రమంలో సింహాద్రి బసవ పున్నయ్య తల్లిదండ్రులు ఆదిశేఖర్, నిర్మల, రిటైర్డ్ టీచర్స్ విజయలక్ష్మి, కె.వి రంగారావు, టిడిపి నాయకులు పల్లబోతు శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు బి.కోటేశ్వరి, ఆర్థల సాంబశివరావు పాల్గొన్నారు.

## జిజిహెచ్‌కు రూ.15 లక్షల వైద్యపరికరాలు బహూకరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్) అభివృద్ధి కోసం జింకాన అందిస్తున్న సేవలు అభినందనీయమని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆసుపత్రి సుశృత హాలులో మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం (జింకానా) సభ్యుడు, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ త్రిపురానేని రవికుమార్ రూ.15 లక్షల విలువ గల వైద్య పరికరాలను అందించారు. డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మత్తు వైద్య విభాగం, కార్డియో థోరాసిక్‌కు సంబంధించిన పరికరాలు ఆపరేషన్‌కు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఆసుపత్రికి జింకాన ఇప్పటికే అనేక దఫాలుగా వైద్య పరికరాలను అందజేసిందని చెప్పారు. మాతాశిశు సంరక్షణ ఆసుపత్రిని రూ.100 కోట్లతో జింకానా అభివృద్ధి చేస్తోందన్నారు. డాక్టర్ త్రిపురనేని రవికుమార్ మాట్లాడుతూ కార్పొరేట్‌లో అందుతున్న సేవలు మాదిరిగా జిజిహెచ్‌లోనూ అందాలన్న ఉద్దేశ్యంతో ఈ పరికరాలను అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కార్డియో థోరాసిక్ విభాగాధిపతి డాక్టర్ హరికృష్ణ, మత్తు వైద్య విభాగం హెచ్‌ఒడి డాక్టర్ పోలయ్య, జింకానా కో-ఆర్డినేటర్ డాక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు.

## ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి జాతీయ స్థాయిలో ర్యాంక్

ప్రజాశక్తి-ఎఎన్‌యు

ఇండియా టుడే-ఎండిఆర్‌ఎ బెస్ట్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ జనరల్ కేటగిరిలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో 12వ ర్యాంకును, రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకును కైవసం చేసుకుంది. రెప్యూటేషన్ అండ్ గవర్నెన్స్', అకడమిక్ అండ్ రీసెర్చ్ ఎక్సలెన్స్', 'ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ లివింగ్ ఎక్స్‌పీరియన్స్', 'పర్సనాలిటీ అండ్ లీడర్‌షిప్ డెవలప్‌మెంట్' అండ్ 'కెరీర్ ప్రోగ్రెషన్ అండ్ ప్లేస్‌మెంట్' ఆధారంగా ఇండియా టుడే -ఎండిఆర్‌ఎ ర్యాంకులను కేటాయించినట్లు వీసీ ప్రొఫెసర్ కె.గంగాధరరావు తెలిపారు. విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది కృషి వల్లే ఈ ర్యాంకు సాధ్యమైందన్నారు. ఇటువంటి ర్యాంకుల ద్వారా విశ్వవిద్యాలయ కీర్తి మరింత ఉన్నత స్థాయికి చేరుతుందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ కె.రత్నషీలామణి, రిజిస్ట్రార్ జి.సింహాచలం, సిడిసి డీన్ వి.రవికుమార్, ఒఎస్‌డి ఆర్‌విఎస్‌ఎస్‌ఎన్ రవికుమార్, సిడిఇ డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు ర్యాంకుల విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.రవి పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కృష్ణారావు, ప్రొఫెసర్ బ్రహ్మాజీరావుకు నియామక పత్రాలు

ప్రజాశక్తి-ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డిగ్రీ (యూజీ) పరీక్షల ఇన్‌ఛార్జి కో-ఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ ఎన్‌వి.కృష్ణారావు (తెలుగు), డైరెక్టరేట్ అఫ్ అడ్మిషన్స్ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా డాక్టర్ పి.బ్రహ్మాజీరావు (పర్యావరణ శాస్త్రం)ను నియమిస్తూ ఇన్‌ఛార్జి వీసీ ప్రొఫెసర్ కె.గంగాధరరావు మంగళవారం ఉత్తర్వులిచ్చారు. తాను బుధవారం బాధ్యతలు చేపడతానని కృష్ణారావు తెలిపారు. ప్రవేశాలకు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకుంటానని, వర్సిటీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చస్తానని బ్రహ్మాజీరావు అన్నారు. వీరికి ఇన్‌ఛార్జి రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్నషీలామణి, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వాస్పత్రిలో ఉచితంగా డెంగీ పరీక్షలు

సిబ్బందితో మాట్లాడుతున్న మురళీకష్ణ సుబ్బరాయణం

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలోని డిస్టిక్ ల్యాబ్‌ను జిల్లా మలేరియా అధికారి టిజమురళీకృష్ణ సుబ్బరాయణం మంగళవారం పరిశీలించారు. జిల్లా వైద్యశాలలో ఎస్‌ఎస్‌హెచ్ ల్యాబ్‌లో డెంగీ పరీక్ష కిట్లు, పరీక్ష నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెనాలి డిస్ట్రిక్ట్ ల్యాబ్లో నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, వైద్యుల సలహా మేరకు ఈ పరీక్షలు ఉచితంగా నిర్వహించి ఫలితాలను వెల్లడిస్తారని, మందులు చికిత్స ఉచితంగా అందిస్తారని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ఎపిడమాలజిస్ట్ డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ డెంగీ నిర్ధారణకు అవసరమైన కిట్లను అందుబాటులో ఉంచామని, గుంటూరు, తెనాలి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. ప్రజలు వీటిని ఉపయోగొచుకోవాలన్నారు. ల్యాబ్ ఇన్చార్జి డి.సుధీర్, మైక్రోబయాలజిస్ట్ నవీన్, డెంగీ పరీక్షలు చేసే విధానాలను వివరించారు. కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి సిహెచ్‌ప్రభాకర్‌రెడ్డి, సబ్ యూనిట్ అధికారులు వి.పున్నారెడ్డి, శ్రీకంఠ ఉమాకాంత్, సిబ్బంది ఎ.చంద్రమౌళి, జి.రవికుమార్, డి.శ్రీనివాసరావు, టి.రామప్రసాద్, డి.నాగమల్లేశ్వరరావు, బి.మల్లేశ్వరరావు, ఎం.రత్నాకరరావు, షేక్ నవీద్, షేక్ రషీద్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవిని కలిసిన తహసీల్దార్ ఫణీంద్ర

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఫణీంద్రబాబు మంగళవారం ఎమ్మెల్యే గళ్లా మాధవిని ఆమె కార్యాలయంలో కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి, నిస్వార్థంగా సేవ చేసి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు.

## నూరుశాతం పింఛన్ల పంపిణీకి చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 58,971 మందికి వార్డు సచివాలయ కార్యదర్శుల ద్వారా గురువారం ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ వందశాతం పూర్తి చేయటానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎం.శ్యాంసుందర్, అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో 206 వార్డు సచివాలయాల పరిధిలోని వివిధ కేటగిరీలకు సంబంధించి 58,971 మంది లబ్ధిదార్లకు రూ.25 కోట్ల 9 లక్షల 96 వేల 500ను వారి ఇంటి వద్దనే 1632 మంది వార్డు సచివాలయ కార్యదర్శుల ద్వారా అందించడానికి చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీ సజావుగా జరిగేలా పర్యవేక్షణకు 42 మంది నోడల్ అధికారులను నియమించామని తెలిపారు. కార్యదర్శులు 1వ తేదీకి ముందే తమకు కేటాయించిన ప్రాంతం, లబ్ధిదార్ల సంఖ్య (కేటగిరి వారీగా), పంపిణీ చేయాల్సిన నగదు తదితర అంశాలను నోడల్ అధికారి ద్వారా తెలుసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. పింఛన్ల పంపిణీ ఉదయం 6 గంటల నుండే ప్రారంభించాలని, ప్రతి గంటకు పంపిణీ చేసిన శాతం జిఎంసికి తెలియచేయాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వచ్చివెళ్లే దారేదీ?!

ప్రజాశక్తి-తాడేపల్లి

సీతానగరంలోని రామకృష్ణ మిషన్ స్కూల్, అన్నపూర్ణ ఎయిడెడ్ పాఠశాలకు సీతానగరంలోని గోరా కాలనీ నుంచి నిత్యం విద్యార్థులు వెళ్లి వస్తుంటారు. విద్యార్థులతో పాటు పెద్దలు కూడా తమ అవసరాల కోసం ఆ మార్గం గుండానే వెళ్లాల్సి ఉంది. అయితే ఇక్కడ నడక మాయమైపోయి పెద్దఎత్తున పిచ్చిచెట్లు పెరిగాయి. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆ పిచ్చిచెట్లు మీదుగానే 83 కుటుంబాలతో పాటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థినీ విద్యార్థులు కూడా భయంగా వెళ్లాల్సి వస్తుంది. పిచ్చిచెట్లు వల్ల విష కీటకాలు సంచరిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఎమ్‌టిఎంసి అధికారులు ఇప్పటికైనా స్పందించి గోరా కాలనీ నుంచి సీతానగరంలోకి వెళ్లేందుకు వీలుగా ఉన్న రోడ్డును బాగు చేయాలని సిపిఎం సీతానగరం కార్యదర్శి కె.మేరి, స్థానికులు కె.పల్లవి కోరుతున్నారు.

## పూడికతీత పనులు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని సీతానగరంలో 14వ సచివాలయం పరిధిలో మురుగు కాలువల పూడికతీత పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ కాల్వలో పెద్దఎత్తున సిల్టు, చెత్త పేరుకుపోయి ఎక్కడి మురుగు అక్కడే నిలబడి దుర్వాసన వస్తోందని స్థానికులు అనేక సార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలుతాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. క్రమంలో అధికారులు డ్రెయినేజీ పూడికతీత పనులను చేయిస్తున్నారు.

## శివప్రియనగర్ ప్లాట్ల యాజమానులకు న్యాయం చేస్తాం: ఎమ్మెల్యే పుల్లారావు

**ప్రజాశక్తి-చిలకలూరిపేట**

శివప్రియ నగర్ ప్లాట్ల యజమానులు గత 3 దశాబ్దాలుగా పలు సమస్యలతో సత మత మవు ఉన్నారని వారి ఇబ్బందులను త్వరలోనే పరిష్క రిస్తానని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళ వారం తన నివాసంలో కలసిన శివప్రియ నగర్ ప్లాట్ల యాజమానిలతో ప్రత్తిపాటి పుల్లారావుని మాట్లాడారు. ప్లాట్లకు వేసిన రోడ్లను కూడా ఆక్రమించడం జరిగిందని, పట్టణం లో మురుగు నీరు వెళ్ళే మార్గం మూసుకు పోవ డంతో ప్లాట్లలో మురుగు నీరు నిలిచిపోయిందని విన్నవించారని, కొందరు ప్లాట్ల యాజమానులు జంగిల్ క్లియ రెన్స్ చేసుకోక పోవడంతో పాములు తిరుగుతున్నాయ ని, ప్లాట్ల నంబర్లు మార్చి అక్రమ రిజిస్ట్రేషన్ల కు పా ల్పడుతున్నారని ఇంకా పలు సమ స్యలను వివరించా మన్నారు. కొద్ది రోజుల వ్యవధి లోనే అన్ని సమస్య లు పరిష్కరిస్తానని ప్రత్తిపాటి ప్లాట్ల యజమానులకు హామీ ఇచ్చారన్నా రు.

## మానవ అక్రమ రవాణాపై అవగాహన ర్యాలీ

**ప్రజాశక్తి - అమరావతి**

అమరావతి మండల కేంద్రం లో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పలోటి జూనియర్ కాలేజీ సహకారంతో అమరావతి పల్లోటి చర్చి నుండి మద్దూరు డౌన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అమరావతి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏవి బ్రహ్మం ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు, ఈ ర్యాలీలో గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సుపీరియర్ సిస్టర్ విన్నరస్ సిస్టర్ డియానా సిస్టర్ గ్రేసీ మరియు పలోటి విచారణ గురువులు ఫాదర్ వినోద్ మానవ అక్రమ రవాణా నిరోధక శాఖ సిబ్బంది మంగమ్మ కోటేశ్వరరావు జిల్లా బాలల సంరక్షణ విభాగం నుండి కృష్ణారెడ్డి శైలజ ర్యాలీలో పాల్గొన్నారు. అమరావతి సీఐ బ్రహ్మం,ఫాదర్ వినోద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సిబ్బంది ,పలోటి జూనియర్ కాలేజ్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు 400 మంది పాల్గొన్నారు

## వాహనదార్లకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

**ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్**

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని,హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపరాదని,ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్యానల్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు తెలిపారు.రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం యొక్క ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు వారి ఆదేశానుసారం సత్తెనపల్లి మండల న్యాయసేవాధికార అధికార సంస్థ చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి వెంకట నాగ శ్రీనివాసరావు సూచనల మేరకు మోటారు వాహనాల చట్టం పై సత్తెనపల్లి రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్ వద్ద, న్యాయ విజ్ఞాన సదస్సు మంగళవారం నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని,లేకపోతే ప్రమాదాల బారిన పడొచ్చని అన్నారు.

# విద్యారంగ సమస్యలపై డిఇఒకు యుటిఎఫ్ వినతి

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

రాష్ట్రంలో గత ప్రభుత్వం అమలు చేసిన విద్యారంగ సంస్కరణల ఫలితంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలపై తల్లిదండ్రుల విశ్వాసం సన్నగిల్లుతుందని ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యం అయ్యే పరిస్థితిలు ఏర్పడ్డాయని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి ప్రేమ్ కుమార్,జి. విజయ సారధి ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు మంగళవారం విద్యా రంగంలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ విద్య రంగంలో కొత్త సమస్యలు తలెత్తక ముందే విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రాథమిక పాఠశాలలు పున్న ప్రారంభించాలని, విద్య రంగంలో సుదీర్ఘకాలంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలు ఆర్థికేతర సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

జిఓ నెం. 117 రద్దుచేసి జిఓ ఎంఎస్ నెంబర్ 53 ప్రకారం ఉపాధ్యాయులను కేటాయించాలని ప్రీ ప్రైమరీ తో పాటు 1 నుండి 5 తరగతిలో ఒకే పాఠశాలలో నడపాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే సిలబస్ ఒకే పరీక్ష విధానం అమలు చేయాలని, హై స్కూల్లో తెలుగు ఆంగ్ల మాధ్యమాలను సమాంతరంగా కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించి పని భారం తగ్గించాలని హై స్కూల్లో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలన్నారు. అదేవిధంగా ఒక కిలోమీటర్ పై బడి దూరం నుండి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో సైతం అక్షరాస్యతా శాతం పెంచేందుకు అవకాశం ఉంటుందని సూచిం చారు. గిరిజన ప్రాంతాలలో ప్లస్ టు స్కూల్ ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమ పాఠశాలలో పనిచేస్తున్న సి ఆర్ టి లను బాషా వాలంటీర్లను రెగ్యులర్ ప్రాతిపదికలను నియమించాలన్నారు. కోవిడ్ సమయంలో మరణించిన మోడల్ స్కూల్ టీచర్ల వారసులకు కారుణ్య నియామకాలు కల్పించాలని ఎయిడెడ్ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, మినిమం టైమ్ స్కేల్ ఉపాధ్యాయ సర్వీసు రెగ్యులర్ చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు.

జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం మోహనరావు, ఏ భాగేశ్వరి దేవి, రాష్ట్ర కౌన్సిలర్ షేక్ ఖాసీం పీరా, జిల్లా కార్యదర్శిలు కె.తిరుపతి స్వామి, షేక్ జమాల్, కె.ఉషా శౌరి రాణి, ఆంజనేయులు, మండల బాధ్యులు వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, షరీఫ్, సత్యానంద్, సాంబయ్య, రాఘవయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనకు ప్రత్యేక బృందాలు : ఎస్పీ

**ప్రజాశక్తి-చిలకలూరిపేట**

పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు మంగళవారం నియోజకవర్గ పరిధిలో పలు పోలీస స్టేషన్లను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యా ప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, వివిధ క్రైమ్ రికార్డులను పరిశీలించారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. మహిళా ఫిర్యాదు దారులకు వెయిటింగ్ రూమ్ వుండాలని, పెండింగ్ లో ఉన్న వాహనాలను త్వరగా డిస్పోస్ చేయాల సి.ఐ. రమేశ్ కు సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలనీ,డ్రంకెన్ డ్రైవ్ లు నిర్వహించాలని,రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవ గాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. హత్యలు, హత్యాయ త్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సీఆర్.పి.సి. తదితర కేసుల రికార్డ్స్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా టీమ్స్ ఫామ్ చేసి అరెస్ట్ చేయాలని ఆదేశించారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలక్షన్ సమయంలో నమోదైన కేసులను సమీక్షించి వాటిలో అరెస్టు లను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా పోలీసు స్టేషన్ పరిధిలో గల స్కూల్స్ వద్ద, హాస్టల్స్ లాంటి ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని, ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థ వంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో గంజాయి నిర్మూలన కోసం కృషి చేయాలని, ఇందుకు ప్రత్యేక టీమ్స్ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్స్ కలిగినవారి కదలికలు,కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నేరాల అడ్డుకట్టకు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. చిలకలూరిపేట పట్టణ పరిధిలోని ఎన్టీఆర్ టిట్కో గృహ సముదాయాలను ఎస్పీ సందర్శించారు. ఇక్కడి ప్రజలతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారి భద్రత కోసం, అక్కడ ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు ఒక పోలీసు ఔట్ పోస్ట్ ఏర్పాటు చేశామని, సమస్యలు వుంటే ఔట్ పోస్ట్ లో తెలిజేయాలని చెప్పారు.

52 ఎకరాల వద్ద ప్రజలతో మాట్లాడుతున్న ఎస్పీ కె.శ్రీనివాసరావు

## విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలి

**ప్రజాశక్తి- వినుకొండ**

విద్యార్థి దశనుండే మనం ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించడం కొరకు కృషి చేస్తే ఉన్నత శిఖరాలకు ఎదుగుతామని వినుకొండ ఎమ్మెల్యే జీవి.ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రమైన శావల్యాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం హెచ్ఎం బొడ్డపాటి విజయలక్ష్మి అధ్యక్షతన సర్వేపల్లి రాధాకష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను, ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీవీ. ఆంజనేయులు, శివశక్తి లీలా ఫౌండేషన్ చైర్మన్, జీవి భార్య గోనుగుంట్ల లీలావతి పాల్గొన్నారు. ట్రిపుల్ ఐటీ లో అర్హత సాధించిన విద్యార్థులకు బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ వారి మెమొంటోలను అందజేశారు. అనంతరం జాతీయ ప్రతిభ ఉపకార వేతనాలకు ఎంపికైన 9మంది విద్యార్థులను అభినందించి, ఇంటర్ విద్యార్థినీలకు స్టూడెంట్ కిట్లను పంపిణీ చేశారు. ఇటీవల బాల్ బ్యాడ్మింటన్ జాతీయస్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థినీలకు పురస్కారాలను అందజేశారు.

## డెంగీ నివారణపై అవగాహన

**ప్రజాశక్తి-అచ్చంపేట**

డెంగ్యూ వ్యాధి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి అచ్చంపేట పీహెచ్సీ వైద్యులు డాక్టర్ రాంబాబు విద్యార్థులకు అవగాహన కల్పించారు .మంగళవారం అచ్చంపేట లోని డా. అంబేడ్కర్ గురుకుల పాఠశాల లోని విద్యార్థులకు డెంగ్యూ వ్యాధి వ్యతిరేక మాసోత్సవం ముగింపు సందర్భంగా డెంగ్యూ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఇటీవల కురుస్తున్న తీవ్ర వర్షాల వల్ల ఇంటి పరిసరాల్లో, లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీరు వారం రోజుల కంటే ఎక్కువ గా నిల్వ ఉండటంతో డెంగ్యూ, మలేరియా వ్యాధికారక దోమలు చేరి గుడ్లను పొదిగి లార్వా దశకు చేరి తర్వాత క్రమంలో దోమలు గా వద్ధి చెంది అనేక దోమకాటు వ్యాధుల కు కారణ మైనందువలన దోమలార్వాల దశలోనే నిర్మూలించాలని వైద్యాధికారి రాంబాబు పేర్కొన్నారు.

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

ప్రస్తుత వర్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టాలని రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ యూనిట్ ఆఫీసర్ కుంచాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డెంగ్యూ, మలేరియా, సీజనల్ వ్యాధుల నివారణపై సమీక్ష సమావేశం జరిగింది. మండల కేంద్రం రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో నీటి నిల్వలు ఉన్న స్థావరాలపై దోమలు నివారణ మందు పిచికారీ చేసి చల్లటం జరిగింది. ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించారు.

## విద్యాభివృద్ధికి ప్రాధాన్యం : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

జీవితాలను మలుపు తిప్పే ఏకైక సాధనం విద్య మాత్రమేనని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు.నరసరావుపేట పట్టణంలోని బరంపేట ఎస్.ఆర్.బి మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులకు కత్తుల రాజసింహుడు మనవడు కత్తుల వంశీకష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు.విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని,దాన్ని సక్రమంగా వినియోగించుకున్న నాడే మెరుగైన ఫలితాలు, ఉన్నత జీవితం సాకారం అవుతుందని తెలిపారు. గతంలో చంద్రబాబు విద్యకు అత్యంత ప్రధాని ఇచ్చారని,దాని ఫలితం గానే శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాష్ట్ర విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో గొప్ప గొప్ప స్థానాల్లో ఉన్నారన్నారు.

శిక్షణ దీపికను ఆవిష్కరిస్తున్న ఎంపిడిఒ తదితరులు

## నీరు, పారిశుధ్యంపై వార్డు సభ్యులకు శిక్షణ

**ప్రజాశక్తి- పెదనందిపాడు :** నీరు, పారిశుధ్యం, పరిశుభ్రతపై మహిళా వార్డు సభ్యులకు స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం అవగాహన కల్పించారు. వాటర్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన కార్యక్రమానికి మండలంలోని రావిపాడు, వరగాని, అబ్బినేనిగుంటపాలెం, గోరుజవోలు గుంటపాలెం, గ్రామాల నుంచి వార్డు మెంబర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, యానిమేటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ కరదీపికను ఆవిష్కరించిన అనంతరం ఎంపిడిఒ సునీతశర్మ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యం నిమిత్తం ఈ అవగాహన ఏర్పాటు చేశామన్నారు. శిక్షణ దీపికలోని అంశాలను అర్థం చేసుకొని పాటించాలని కోరారు. గ్రామస్థాయిలో పనిచేసే జలజీవన్ మిషన్, స్వచ్ఛభారత్ మిషన్,గ్రామ నీరు పారిశుధ్య కమిటీలు, గ్రామ జల సంఘాలు, గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగాలపై వాటర్ ఎయిడ్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ సురేష్ వివరించారు. ఇఒపిఆర్‌డి సాయిలీల, సూపరింటెండెంట్ స్వామిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీలు శ్రీనివాసరావు, కళ్యాణి, వాటర్ ఎయిడ్ ప్రతినిధులు సాయి, సునీల్ కుమార్, రాజశ్రీ, లక్ష్మి పాల్గొన్నారు.

ఎంఎంకె స్టేడియంలో రోటరీక్లబ్ అధ్యక్షులను సన్మానిస్తున్న జయసత్యం, శ్రీనివాసరావు తదితరులు

## మంగళగిరి, తాడేపల్లి రోటరీ అధ్యక్షులు శ్రీనివాసరావు, రమేష్‌కు సత్కారం

**ప్రజాశక్తి - మంగళగిరి :** మంగళగిరి ఎంఎంకె స్టేడియం ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షునిగా గాజుల శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షునిగా రావూరి రమేష్ స్టేడియం సభ్యులు అయినందున సోమవారం రాత్రి స్టేడియం ఆధ్వర్యంలో సన్మానించారు. ముఖ్య అతిథులుగా టిడిపి గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, తెలుగు మహిళ రాష్ట్ర నాయకులు ఆకుల జయసత్య, ప్రముఖ న్యాయవాది, ఆడిటర్ దామర్ల నరసింహం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు హాజరయ్యారు. పోతినేని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎంఎంకె స్టేడియంను ఇబ్బందులకు గురి చేయగా న్యాయవాది నరసింహం లీగల్‌గా స్టేడియంకు రక్షణ కలిగించారన్నారు. స్టేడియంను లోకేష్ సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు.

## 3, 4 తేదీల్లో జీ తెలుగు సరిగమప ఆడిషన్లు

**ప్రజాశక్తి-గుంటూరు :** జీ తెలుగు సరిగమప సీజన్ 16 ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్ ఆడిషన్లు రాజమండ్రి, విజయవాడలో శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయటానికి నిర్వహిస్తున్న ఈ ఆడిషన్స్‌ను వినియోగించుకోవాలని, 15-30 ఏళ్ల గాయనీ, గాయకులు అర్హులుని తెలిపారు. ఆగస్టు 3న రాజమండ్రి, కలామ్ జూనియర్ కాలేజి అండ్ డిగ్రీ కాలేజీలో ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ జరుగుతాయని పేర్కొన్నారు. 4వ తేదీన విజయవాడ, గురునానక్ కాలనీలోని గేట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ సైన్సెస్‌లో జరుగుతాయని, వివరాలకు 9154670067 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

క్రీడాకారులతో కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్యే రామాంజనేయులు

# సామర్థ్యాల పెంపుదలకు క్రీడలు దోహదం

**ప్రజాశక్తి-గుంటూరు**

ప్రతి ఒక్కరూ విద్యార్థి స్థాయి నుండే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, క్రీడల్లో పాల్గొనటం వల్ల ఆలోచనా శక్తి, సామర్థ్యాలు పెంచుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అన్నారు. మంగళవారం గుంటూరు రూరల్, నల్లపాడులోని లయోలా పాఠశాలలో ఆంధ్రా, తెలంగాణ రీజియన్ ఐసిఎస్ఈ అండ్ ఐఎస్‌సి పాఠశాలల బాలికల బాస్కెట్‌బాల్ పోటీలను కలెక్టర్ నాగలక్ష్మి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు ప్రారంభించారు. తొలుత క్రీడాజ్యోతి వెలిగించి, బెలూన్స్, పావురాళ్లను ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థినుల బృందం చేసిన స్వాగత నృత్యం ఆకట్టుకుంది. కలెక్టర్ మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటముల్ని సమానంగా స్వీకరించాలన్నారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ క్రీడాకారులు తమ సామర్థ్యం నిరూపించుకోవటానికి ఈ క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. పాఠశాల కరస్పాండెంట్ రెవ.ఫాదర్ డాక్టర్ పి.ఆంటోని మాట్లాడుతూ మూడ్రోజుల పాటు నిర్వహించే క్రీడల్లో 45 జట్లు పోటీ పడుతున్నాయని చెప్పారు. ప్రిన్సిపాల్ రెవ.ఫాదర్ సురేష్‌కుమార్ మాట్లాడిన అనంతరం క్రీడాకరులను కలెక్టర్, ఎమ్మెల్యే పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో గుంటూరు నగర స్టెమ్ స్కూల్ ప్రిన్సిపాల్ రెవ.ఫాదర్ భరత్‌రెడ్డి, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఎస్.సవేరి, హోలీ ఫ్యామిలీ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఎం.విజయరాణి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాకుమాను తహశీల్దార్‌గా వెంకటస్వామి

**ప్రజాశక్తి - పెదనందిపాడు**

కాకుమాను మండలం నూతన తహశీల్దార్‌గా బి.వెంకటస్వామి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో గుంటూరు ఆర్డీవో ఆఫీసులో పనిచేసి బదిలీల్లో భాగంగా కాకుమానుకు వచ్చారు. నూతన తహశీల్దార్‌కు రైతు సంఘం నాయకులు నల్లమోతు రాజేంద్ర, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# పేదలవాడల అభ్యున్నతే ప్రథమ లక్ష్యం : ఎమ్మెల్యే నసీర్

**ప్రజాశక్తి-గుంటూరు**

శారదా కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే నసీర్ అహ్మద్

పేదల వాడల్లోని ప్రజల స్థితిగతులు మెరుగుపరచాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసిర్ అన్నారు. శారద కాలనీ 50వ డివిజన్‌లోని వివిధ లైన్లను ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించారు. శారద కాలనీ మార్జిన్ రోడ్డులో చెత్తాచెదారం పేరుకుపోయి ఉండడాన్ని గమనించి పారిశుధ్య విభాగం అధికారుల్ని తీవ్రంగా మందలించారు. ఇంటింటికీ కుళాయి సదుపాయం కల్పించాలని, ప్రతిరోజూ నీటి సరఫరా చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. డ్రెయినేజీ వ్యవస్థ సరిగ్గా లేదని, శారదా కాలనీలోని మిగిలిన లైన్‌లకు రోడ్లు, డ్రెయిన్లు నిర్మించటానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు తక్కువ ఎత్తులో ఉన్నచోట, ఒరిగిన ప్రదేశాలలో సరిచేయాలని, విద్యుత్ తీగలు వేలాడకుండా, పైకి లాగాలని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎం.భారతి, జి.ప్రభాకర్, ఎం.నరసింహారావు, బాజీ, దయారత్నం, సరోజినీ, అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ స్ఫూర్తితో వైద్యశిబిరాలు

చిర్రావూరు వైద్యశిబిరంలో వైద్యులు, టిడిపి నాయకులు

**ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్**

మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో, టిడిపి చిర్రావూరు గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, యాపిల్ ఇంటర్నేషనల్ డెంటల్ హాస్పిటల్ సంయుక్త సహకారంతో మంగళవారం చిర్రావూరు జెడ్‌పి పాఠశాలలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. 200 మంది విద్యార్థిని, విద్యార్థులకు, వందమంది గ్రామస్తులకు ఉచితంగా కంటి పరీక్షలు, దంత పరీక్షలు చేసినట్లు శ్రీనివాసరావు చెప్పారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సిహెచ్ లాల్చంద్, హైస్కూల్ హెచ్‌ఎం అరుణశ్రీ పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేష్ సహకారంతో, ఆరోగ్య సంజీవిని రథం ద్వారా వడ్డేశ్వరం జండా చెట్టు వద్ద మంగళవారం సుమారు వందమందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు, టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి మద్దినేని సుబ్రమణ్యం, షేక్ ఇమాంస, జానీ పటాన్, మస్తాన్‌వలి, మర్రి మౌలాలి, వడ్డేశ్వరం బాబురావు పాల్గొన్నారు.

వడ్డేశ్వరం వైద్య శిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు, ఈపూరి బాబు

## ఇంటివద్దే పింఛన్ల పంపిణీ

**ప్రజాశక్తి - మంగళగిరి**

ఎమ్‌టిఎంసి పరిధిలో సామాజిక పింఛన్లను గురువారం లబ్ధిదార్ల ఇళ్లవద్దే పంపిణీ చేస్తామని కమిషనర్ ఆలింబాష మంగళవారం తెలిపారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో 13,110 మందికి గాను సుమారు రూ.5 కోట్ల 55 లక్షల 62 వేల 500 సొమ్మును పంపిణీ చేస్తామన్నారు. 285 మంది సచివాలయ సిబ్బంది, నగరపాలక సిబ్బంది ఉదయం 5.30 గంటల నుండే పంపిణీని ప్రారంభిస్తారని, పర్యవేక్షణకు 11 మందిని నియమించామని చెప్పారు. లబ్ధిదార్లంతా ఇళ్ల వద్దే అందుబాటులో ఉండాలని కోరారు.

కుమార్ రాజాను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

## కుమార్‌రాజాకు మేజర్‌గా పదోన్నతి

**ప్రజాశక్తి-గుంటూరు**

స్థానిక టిజెపియస్ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులుగా, ఎన్‌సిసి అధికారిగా విధులు నిర్వహిస్తున్న కెప్టెన్ పి.కుమార్‌రాజాను డిజి. ఎన్‌సిసి (న్యూ ఢిల్లీ) వారు మేజర్‌గా పదోన్నతి కల్పించ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మేజర్ ఎబిపి మనోహర్ తెలిపారు. కుమార్‌రాజా సేవలను గుర్తించి ఈ పదోన్నతి ఇచ్చారన్నారు. తమ కళాశాల ఎన్‌సిసి అధికారికి ఈ పదోన్నతి రావడం ఎంతో సంతోషకరమన్నారు. అంతేకాకుండా తమ కళాశాల నుండి రిపబ్లిక్ డే పెరేడ్‌కు ఇద్దరూ లేదా ముగ్గురు ఎంపికయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సంవత్సరం తలసేన సైనిక్ క్యాంపు ఢిల్లీకి ఇద్దరు ఎన్‌సిసి కేడెట్లు ప్రాథమికంగా ఎంపికైనట్లు చెప్పారు. ఎన్‌సిసిలో కెప్టెన్ నుండి మేజర్‌కి పదోన్నతి పొందిన పి.కుమార్‌రాజాను కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ కె.వి బ్రహ్మం, అధ్యాపకులు అభినందించారు.

ఎలిజబెత్‌రాణి దంపతులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

## ఉపాధ్యాయిని ఎలిజబెత్‌రాణికి సత్కారం

**ప్రజాశక్తి-గుంటూరు**

విద్యార్థులకు విద్యాబుద్ధులు, క్రమశిక్షణ, నైతిక విలువలను నేర్పి, సమాజానికి ఉత్తమ పౌరులను అందిస్తున్న ఎలిజబెత్‌రాణి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారని గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. వట్టిచెరుకూరు మండలం, వింజనంపాడు జెడ్పీ హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ (బయలాజికల్ సైన్స్)గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన ఎలిజబెత్‌రాణి సన్మాన కార్యక్రమం మంగళవారం పాఠశాల హెచ్‌ఎం జాన్సీరాణి ఆధ్వర్యంలో నిర్వహిచారు. వట్టిచెరుకూరు ఎంఇఒ-1 సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ విద్యాభివద్ధికి ఎలిజిబెత్ రాణి ఎంతగానో కృషి చేశారన్నారు. ఎంఈఓ-2 నిర్మల మాట్లాడుతూ విధి నిర్వహణే ఘనతకు మూలమని, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించినప్పుడు విద్యార్థులు, తల్లిదండ్రుల మన్ననలను పొందుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ జి.మోహనరావు, ఉపాధ్యాయులు శైలజ, డి.చంద్రిక, శివకుమారి, వీరయ్య, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలిజబెత్‌రాణి దంపతులను సన్మానించారు.

అధికారులకు సమస్యను వివరిస్తున్న కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ

# హద్దులను మూడ్రోజుల్లో తేల్చకుంటే ధర్నా

- మైనింగ్‌పై ఫిర్యాదు నేపథ్యంలో యడవల్లిలో అధికారుల పరిశీలన
- సమస్యను వివరించిన దళిత రైతులు, కౌలురైతు సంఘం

**ప్రజాశక్తి-చిలకలూరిపేట**

యడవల్లిలో అక్రమంగా మైనింగ్ చేస్తున్నారని మండలంలోని యడవల్లి దళిత రైతుల ఫిర్యాదు నేపథ్యంలో సంబంధిత భూములను ఆర్‌డిఒ, మైనింగ్ శాఖాధికారి, డిప్యూటీ తహశీల్దార్ తదితరులు మంగళవారం పరిశీలించారు. తవ్వకాలు నిలిపేసే అధికారం తమకు లేదని, అయితే వాగు పోరంబోకు, ఇతర భూములకు రెండు మూడ్రోజుల్లో హద్దులు చూపిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా స్థానికంగా పరిస్థితిని అధికారులకు కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ వివరించారు. మొత్తం 416 ఎకరాలను కొలవాలని, అందులో ప్రస్తుతం మైనింగ్ జరుగుతున్న 213 ఎకరాలకు మించి భూమి ఉందో లేదో తేల్చాలని కోరారు. వాగు పోరంబోకు ఎంత? అందులోనూ మైనింగ్ చేస్తున్నారా? అనే విషయాన్ని నిర్ధారించాలన్నారు. ప్రభుత్వం ఎన్‌ఒసి ఇచ్చిన దానికంటే అధిక విస్తీర్ణంలో మైనింగ్ జరుగుతున్నట్లు స్థానిక రైతులు చెబుతున్నారని అన్నారు. రైతులకు కొన్ని దశాబ్దాల కిందట సొసైటీ పేరుతో కలెక్టర్ ఇచ్చిన ఏకపట్టా భూమి 416 ఎకరాల్లోనూ మైనింగ్ జరుగుతోందన్నారు. ఇప్పటికే రకరకాల సమస్యలున్న ఈ భూముల్లో మైనింగ్‌కు అధికారులు అనుమతులెలా ఇచ్చారని నిలదీశారు. దీనిపై రైతులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలను రెండు మూడ్రోజుల్లో ఇవ్వకున్నా, హద్దురాళ్లు వేయకున్నా తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. గతంలో దళితుల వద్ద భూములు తీసుకున్న నేపథ్యంలో బాధితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం ఇవ్వాలని, మీగులు భూములను తేల్చి వాటినీ దళిత కుటుంబాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో రైతులకు పరిహారం ఇచ్చిన తాలుకూ జాబితాను బహిర్గతం చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు, యడవల్లి సొసైటీ రైతులు కె.శివయ్య, వి.సంషన్, వి.వెంకట స్వామి, టి.వెంకట్రావు, కె.రోశయ్య పాల్గొన్నారు.

## తిమ్మాపురం జెడ్‌పి పాఠశాలలో పల్నాడు కలెక్టర్ తనిఖీ

**ప్రజాశక్తి - యడ్లపాడు**

మండలంలోని తిమ్మాపురం జెడ్‌పి పాఠశాలను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మంగళవారం సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని, వడ్డించే విధానాన్ని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని, వారంలో నాలుగు రోజులు తప్పనిసరిగా ఉడికించిన కోడి గుడ్డు అందించాలని హెచ్‌ఎం ఎవి నాయుడును ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో తనిఖీలు చేసి మధ్యాహ్న భోజనం అమలు తీరును పర్యవేక్షించాలని, అన్ని పాఠశాలల్లోనూ పరిశుభ్ర వాతావరణం నెలకొల్పాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లును కలెక్టర్ ఆదేశించారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

విద్యార్థులతో మాట్లాడి.. చదువు గొప్ప అవకాశమని, దాన్ని సద్వినియోగం చేసుకున్న ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులతో చెప్పారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ అస్రాపునీస్, ఎంపిడిఒ వై.శ్రీనివాసరావు ఉన్నారు.

# గుర్రపు డెక్కను తొలగించేందుకు చర్యలు

- రూ.5.7 కోట్లతో పనులకు ఉత్తర్వులు : గుంటూరు కలెక్టర్
- ప్రజాశక్తి కథనానికి స్పందన

కాల్వలు పరిశీలిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

**ప్రజాశక్తి-దుగ్గిరాల**

కృష్ణా-పశ్చిమ విభాగం హెడ్ రెగ్యులేటర్ నుండి దుగ్గిరాల లాకుల వరకూ ఇరిగేషన్ కాల్వలను గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మంగళశారం పరిశీలించారు. జిల్లాలో నీటిపారుదల కాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, తూటికాడ తొలగింపు పనుల్లో జాప్యం జరుగుతుందని ఈనెల 29న ప్రజాశక్తిలో 'బాగు-జాగు' శీర్షికన వచ్చిన కథనానికి కలెక్టర్ స్పందించి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. కాల్వలకు నీరు విడుదల చేసినందున పనులు అత్యంత వేగంగా చేయాలని అధికారులను ఆదేశించారు. తొలుత హెడ్ రెగ్యులేటర్‌ను పరిశీలించిన తర్వాత కాల్వ ప్రవాహ పరిమాణం, నీటి లభ్యత గురించి అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. కొండవీటి వాగును, అక్కడున్న ఎత్తిపోతల పథకం, కొండవీటి వాగు పంప్ హౌస్‌ను పరిశీలించారు. అనంతరం గుంటూరు ఛానల్ లీడింగ్ ఛానల్, 1.2 కిలోమీటర్ల వద్ద ఉన్న హెడ్ రెగ్యులరేటర్‌ను పనితీరును, కాల్వలో తొలగిస్తున్న గుర్రపు డెక్కను పరిశీలించారు. 2.2 కిలోమీటర్ల వద్ద గుర్రపు డెక్క తొలగించే పనులు తనిఖీ చేసి మున్సిపాలిటీ మురుగునీరు కాల్వలో ప్రవహించే ప్రాంతాలను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. పెద్ద కొండూరు, వీర్లపాలెం గ్రామాల పరిధిలోని పొలాలు వర్షపు నీటిలో మునిగి ఉన్న పరిస్థితిని డ్రెయినేజ్ అధికారులతో చర్చించారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ గ్రీవెన్స్‌లో రైతులకు సంబంధించిన ఫిర్యాదులే అధికంగా వస్తున్నాయని, అందువల్ల స్వయంగా పరిశీలనకు వచ్చానని చెప్పారు. వ్యవసాయ పనులు ప్రారంభమైనందున పంటల సాగుకు అవసరమైన నీటిని కాల్వల ద్వారా ఇస్తున్నామని, నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న గుర్రపు డెక్క తొలగించేందుకు ఇప్పటికే రూ.5.7 కోట్లతో 76 పనులు చేపట్టేందుకు వర్క్ ఆర్డర్ జారీ చేశామని చెప్పారు. పనులు వేగవతంగా జరుగుతున్నాయని, నెల రోజుల్లోపు 70 శాతం పూర్తి అవుతాయని అన్నారు. ఇచ్చిన కాంట్రాక్ట్ ఆరు నెలల వరకూ ఉంటుంది కాబట్టి అప్పటి వరకూ అవసరమైన పనులు చేపడతారన్నారు. సుమారు రూ.కోటితో పెదవడ్లపూడి వద్ద హైలెవల్ కెనాల్ పనులు పూర్తయితే మంగళగిరి, తెనాలి, పొన్నూరు నియోజకవర్గాలకు నీటి సరఫరాకు అవకాశం ఉందని మీడియా వారు, టిడిపి వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి గూడూరు వెంకటరావు కలెక్టర్ దృష్టికి తేవటంతో దీనిపై అధికారుతో సమీక్షిస్తామని కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజినీరు వి.ఉమామహేశ్వరరావు, కార్యనిర్వాహక ఇంజినీరు ఎస్.కె.వి.ప్రసాదరావు, కృష్ణా పశ్చిమ డెల్టా కార్యనిర్వాహక ఇంజినీరు ఎస్.మల్లికార్జున్, డ్రెయినేజీ కార్యనిర్వాహక ఇంజినీరు పి.వెంకటరత్నం పాల్గొన్నారు.

## శిరోమణి మృతికి సిపిఎం సంతాపం

**ప్రజాశక్తి-గుంటూరు** : సిపిఎం సీనియర్ నాయకులు పరుచూరి నాగేశ్వరరావు భార్య చిగురుపాటి శిరోమణి మృతికి సిపిఎం గుంటూరు జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. ఈ మేరకు పార్టీ జిల్లా కార్యదర్శి పాశం రామారావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పరుచూరి నాగేశ్వరరావు సిపిఎంలో చురుగ్గా పని చేయడానికి, వారి కుమారుడు అజయ్‌కుమార్ ప్రజావైద్యునిగా సేవలు అందించడానికి శిరోమణి ఎంతగానే సహకరించారని పేర్కొన్నారు. ఆమె మృతి సిపిఎంకు లోటని, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## నేడు ఎఎన్‌యు పీజీ సెట్ అర్హత పరీక్ష

**ప్రజాశక్తి - ఎఎన్‌యు** : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెల్ఫ్ సపోర్ట్ కేటగిరి విభాగంలో 2024-25 విద్యా సంవత్సరానికి భర్తీ చేయనున్న ఎంఎ, ఎంఎస్‌సి, ఎం.కామ్, ఎంఎ జర్నలిజం, ఎంఎ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, ఎంఎల్ఐఎస్‌సి, ఎంఇడి, ఎంపీఈడి కోర్సులకు బుధవారం అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ జి.అనిత మంగళవారం తెలిపారు. వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్ www.anu.ac.in ను సంప్రదించాలని సూచించారు.

# విద్యార్థికి ఆలోచనలే పెట్టుబడి

**ప్రజాశక్తి-గుంటూరు**

దినకర లక్ష్మణను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

విద్యార్థి తన ఆలోచనలను పెట్టుబడులుగా మార్చి సమాజహిత వ్యాపారాన్ని విజయపథంలో నడపాలని ప్రముఖ అంతర్జాతీయ కంపెనీ ఎమ్ఎక్స్ ఏవియేషన్ సోలుషన్స్ (అమెరికా) వ్యవస్థాపకులు, సిఈఓ దినకర లక్ష్మణ నాగళ్ల అన్నారు. ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి పూర్వ విద్యార్థి అయిన దినకర లక్ష్మణ మంగళవారం కళాశాలలో 'టర్నింగ్ ఐడియాస్ ఇన్‌టూ ఇన్వెస్ట్ మెంట్స్ - రోడ్ మ్యాప్ టూ ఎట్రాక్ట్ ఇన్వెస్టర్స్' అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్టార్టప్ కంపెనీల స్థాపనలోని వివిధ దశలను, వాటి విజయానికి పాటించాల్సిన పద్ధతులను వివరిస్తూ, గతంలో ప్రారంభించిన వివిధ కంపెనీల కార్యకలాపాలు, ఆగిపోవడానికి గల కారణాలు, సందర్భాలను వివరించారు. వినూత్న ఆలోచనలతో ప్రజానీకానికి అవసరమైన యాప్‌ల రూపకల్పన ద్వారా జరిగే కార్యకలాపాలతో ఆర్థిక పురోగతి సాధించుకోవాలని స్విగ్గి, జొమెటో, ఓలా, రాపిడో, అమెజాన్, వంటి వివిధ వ్యాపార కార్యకలాపాలు సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన యాప్‌ల ద్వారానే జరుగుతున్నాయని, దానికి ఆలోచనలే పట్టుబడులని, అందుబాటులో వున్న యాప్‌లలో అతి తక్కువ శాతం మాత్రమే ఉపయోగంలో ఉన్నాయని చెప్పారు. నిత్యం మారుతున్న టెక్నాలజీని అందుకోవాలని సూచించారు. ఎంచుకున్న రంగంలో లక్ష్య సాధన దిశగా ప్రణాళికతో ముందుకు సాగాలని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ నుండి ఎఎన్‌ఎంలను మినహాయించాలి

**ప్రజాశక్తి-గుంటూరు** : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న గ్రేడ్ 3 ఎఎన్‌ఎంలను సామాజిక పింఛన్ల పంపిణీ విధుల నుండి మినహాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా కోరారు. మంగళవారం నగర ఇన్‌ఛార్జి కమిషనర్ ఎం.శ్యామ్‌సుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఒకే రోజు వ్యాక్సినేషన్, ట్రైనింగ్ కార్యక్రమాలు ఉన్నాయని, వాటితోపాటు సామాజిక పింఛన్ల బాధ్యతలూ అప్పగిస్తే సాధ్యం కాదని తెలిపారు. దీంతో కమిషనర్ సానుకూలంగా స్పందించారని చాంద్‌బాషా పేర్కొన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కరీముల్లా షాఖాదరి, జిల్లా ఉపాధ్యక్షులు రెహమాన్, నగర కోశాధికారి శ్రీనివాస్‌కుమార్ పాల్గొన్నారు.

## బ్రెయిన్ అనూరిజంకు శ్రేష్ఠ హాస్పిటల్‌లో విజయవంతంగా చికిత్స

**ప్రజాశక్తి-గుంటూరు**



మట్లాడుతున్న డాక్టర్ నాగార్జున గొట్టిపాటి

బ్రెయిన్ అనూరిజం ఉన్న రోగికి శ్రేష్ఠ హాస్పిటల్స్ విజయవంతంగా చికిత్స అందించింది. విపరీతమైన తలనొప్పితో బాధపడుతున్న రోగికి వినూత్నమైన అసిస్టెడ్ కాయిలింగ్ ప్రక్రియ నిర్వహించి, సమస్యలేమీ డిశ్చార్జ్ చేశారు. చికిత్స వివరాలను హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జున గొట్టిపాటి మంగళవారం మీడియాకు వివరించారు. హాస్పిటల్‌కు చేరుకున్న సదరు 58 ఏళ్ల మహిళా రోగిని తమ హాస్పిటల్ బృందం పరీక్షించగా 8 మిల్లీ మీటర్ల అనూరిజం ఉందని నిర్ధారణైందన్నారు. తమ హాస్పిట్‌లో నైపుణ్యం కలిగిన న్యూరో వాస్కులర్ నిపుణులు అధునాతన స్టెంట్‌లు, కాయిల్స్ ఉపయోగించి, ఫెమోరల్ పంక్చర్ ద్వారా అసిస్టెడ్ కాయిలింగ్ విధానాన్ని ఉపయోగించి అనూరింజను సమర్థవంతంగా మూసివేశారన్నారు. తమ హాస్పిటల్‌లో కార్డియాలజీ, న్యూరాలజీ, పల్మనాలజీ, క్రిటికల్ కేర్, గ్యాస్ట్రో ఎంటరాలజీ, నెఫ్రాలజీ, డయాబెటాలజీ, లాపరోస్కోపి, గైనకాలజీ, ఇఎన్‌టి, ప్లాస్టిక్ సర్జీరీ, యూరాలజీ, రేడియాలజీ, ఎమర్జెన్సీ సేవలతో సహా అన్ని వైద్య సదుపాయాలు లభిస్తాయని చెప్పారు.

## సెయింట్ ఆన్స్‌లో కేన్సర్‌పై అవగాహన సదస్సు

**ప్రజాశక్తి-గుంటూరు:** సర్వైకల్ కేన్సర్‌పై స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. రమేష్ హాస్పిటల్స్ గైనకాలజిస్ట్ డాక్టర్ డి.అనిత మాట్లాడుతూ వ్యాధి నిర్ధారణ, ప్యాప్‌స్మియర్ విధానం, వ్యాక్సినేషన్ గార్డ్ సిల్ సర్వే నెక్స్, వ్యాక్సిన్‌ల గురించి వివరించారు. 9-45 ఏళ్ల మధ్య వయస్సు వారు కేన్సర్‌పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెవ.స్టిస్టర్ సంధ్య.టి, బి.జాయిస్, జి.సరోజ, సిహెచ్.స్వర్ణ చరణిరాయ్, ఆర్.ఫణిరాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

డాక్టర్ అనితతో విద్యార్థినులు, అధ్యాపకులు

**ఎన్ఇపిపై అవగాహన..**

కళాశాలలో నూతన జాతీయ విద్యా విధానం, హానర్స్ డిగ్రీ కోర్సులపై ప్రిన్సిపాల్ రెవ.సస్టిర్ సంధ్య.టి. అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించగా అన్ని విభాగాధిపతులు కళాశాలలో అడ్మిషన్ ప్రక్రియ, ఆన్‌లైన్ అడ్మిషన్ విధానం, సర్టిఫికెట్ కోర్సుల ఉపయోగాలు, స్కిల్ ఎన్‌హ్యాన్స్‌మెంట్, ఉద్యోగావకాశాలు, సెమిస్టర్ విధానంపై వివరించారు.